అక్రమ వ్యాపారాలపై ఉక్కుపాదం

సంగారెడ్డి జిల్లాలో 66 కేసులు..
130 మంది నిందితులు
గ్యాస్ రీఫిల్లింగ్‌లో
1421 సిలిండర్లు స్వాధీనం

సంగారెడ్డి, జనవరి 28: అక్రమ వ్యాపారాలపై ఇటీవల జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సంగారెడ్డి జిల్లాలో పోలీసుల తనిఖీల్లో 66 కేసులు నమోదు చేసి 130 మంది నిందితులపై కేసులు పెట్టారు. మొత్తం రూ.1,70,88,080 విలువైన గంజాయి, మద్యం, రేషన్ బియ్యం, గ్యాస్ రీఫిల్లింగ్ సిలిండర్లు, డీజిల్ ట్యాంకర్లు, కెమికల్ లారీలు, అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్న లారీలు, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాపై పోలీసులు దాడులు చేసి 634.06 కిలోలు పట్టుకున్నారు. ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీల్లో 12584.07 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడి చేసి 1421 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

వాహన తనిఖీలలో లభ్యమైన గంజాయితో టాస్క్‌ఫోర్స్ పోలీసులు (ఫైల్)

అక్రమ మద్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసు(ఫైల్)

టాస్క్‌ఫోర్స్‌తో బయటపడ్డ అక్రమాలు

ఎన్నికలను పురస్కరించుకుని బదిలీల్లో భాగంగా జిల్లాకు ఎస్పీగా వచ్చిన చెన్నూరి రూపేశ్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ దాడులతో జిల్లా కొనసాగుతున్న అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేశారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం తరలింపుపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈలాంటి చర్యలతో జిల్లాలో అక్రమ వ్యాపారాలు సాగించే వారు వెనుకడుగు వేస్తారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నేడు వరసిద్ధి వినాయక ఉత్సవాలు

హద్నూర్ వరసిద్ధివినాయక స్వామి ఆలయం, (ఇన్‌సెట్‌లో సిద్ధివినాయక విగ్రహం)

న్యాల్‌కల్, జనవరి 28: స్వయంభూ వరసిద్ధివినాయక స్వామి 224వ జయంతోత్సవాలకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సోమవారం స్వామివారి జయంతోత్సవాల్లో భాగంగా ఆలయంలో వేదఘోషం, దీప ప్రజ్వలన, ధ్వజారోహణ, స్వస్తి పుణ్యాహ వాచనం, అభిషేకం, దేవతా ఆహ్వానం, హారతి, గణపతి హవనాలు, హోమ సమిష్ట, పూర్ణాహుతి, మహా నైవేద్యం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. స్వామివారి జయంతోత్సవాలకు మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకే పోటీలు

రంజోల్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్, జనవరి 28 : విద్యార్థులను ప్రోత్సహించేందుకే క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి అన్నారు. ఆదివారం జహీరాబాద్ మండలంలోని రంజోల్‌లో ఉజ్వల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ స్థాయిలో టోర్నమెంట్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం జీ. రాములు, ఖాజామియా, ఇస్మాయిల్, రాములు, ఖలీల్, వర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

మల్లన్న ఆలయంలో సట్టి ఉత్సవాలు

ఉత్సవాల్లో డోలువాయిస్తున్న కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి, తదితరులు

అందోల్, జనవరి 28 : జోగిపేటలోని మల్లన్న ఆలయంలో ఆదివారం సట్టి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో మంత్రి దామోదర రాజ నర్సింహ, ట్రేడ్‌ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేయగా, నిర్వాహకులు వారిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

సోలక్‌పల్లి రైతు వేదికలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

జిన్నారం, జనవరి 28 : మండల కేంద్రం జిన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న 1993-94 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ముప్పై ఏండ్ల తర్వాత కలుసుకుంటే ఆ అనుభూతి ఎలా ఉంటుందో మాటల్లో వివరించలేమని పూర్వవిద్యార్థులు తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు శర్మ, అనంతరెడ్డి, కృష్ణారెడ్డిలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనింగ్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

కంది, జనవరి 28: పేదలకు పంపిణీ చేసిన భూములను ఆక్రమించుకొని మైనింగ్ పనులు కొనసాగిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంది మండలం ఎర్రనూర్ శివారులో కొనసాగుతున్న మైనింగ్ పనులను నిలిపివేయాలన్నారు. ఆదివారం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా జరుపుతున్న తవ్వకాలతో పంట పొలాలన్నీ దెబ్బతినడంతో పాటు కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. పేదల భూములు ఆక్రమణకు గురవ్వడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులు సబిత, భాగ్యమ్మ, కృష్ణ, మల్లేశం ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చౌటకూర్, జనవరి 28: బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. చౌటకూర్‌లో ఆదివారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంతరావుకులకర్ణి, ఓదెల మాణిక్‌రావు పాల్గొన్నారు.

కూతురు వివాహ విందుకు మంత్రి స్థల పరిశీలన

చౌటకూర్, జనవరి 28: కూతురు వివాహ విందుకు ఆదివారం అవసరమైన స్థలాన్ని మంత్రి దామోదర రాజనరసింహ పరిశీలించారు. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో సింగూరు చౌరస్తా, సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారి పక్కన దాదాపు 40 ఎకరాల వ్యవసాయ భూమిని ఎంపిక చేశారు. మార్చి 2న వివాహ విందుకు నియోజకవర్గంతో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి హాజరయ్యే నేతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. స్థల చదును తదితర పనులు త్వరలో ప్రారంభించనున్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నత్తి దశరత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దపట్ల వినయ్‌గౌడ్, సుల్తాన్‌పూర్ ఉపసర్పంచ్ గుండన్నోల్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి దామోదర

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

న్యాల్‌కల్, జనవరి 28 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మండలంలోని మెటల్‌కుంట సర్పంచ్ పీటర్ రాజ్ అన్నారు. ఆదివారం గ్రామంలోని బీసీ కాలనీలో జిల్లాపరిషత్, మండలపరిషత్ నిధుల కింద రూ.7 లక్షలతో చేపడుతున్న సీసీ, మురుగు కాల్వ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాండురంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, వెంకటేశ్, సంజీవ్, రామేశ్, షఫీయొద్దీన్, బాల్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్, ఇసాక్, షరీఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పీటర్‌రాజ్

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న ఎంబీ అలీ అక్బర్

జహీరాబాద్, జనవరి 28 : కోహీర్‌లో కంధకం, వక్ఫ్ భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికుడు ఎంబీ అలీ అక్బర్ కోరారు. ఆదివారం జహీరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ కోహీర్‌కు చెందిన ఓ రాజకీయ నేత భూకబ్జాలు చేస్తున్నారని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కోహీర్‌లో కంధకం భూములతోపాటు పట్టా భూములకు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కోహీర్ గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

కబడ్డీ క్రీడాకారులతో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 28 : కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహిస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో సీనియర్ కబడ్డీ ఆటగాడు గౌతం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్‌ను కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. ముత్తంగిలో జిల్లా స్థాయి రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్ ముదిరాజ్, సం ఘం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, ఉప సర్పంచ్ రంగారెడ్డి, పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో ఎమ్మెల్యే

రామచంద్రపురం, జనవరి 28 : గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు ప్రతి ఒక్కరిలో భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం, జాతరలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం కరువు

- ఏటా తగ్గుతున్న పంటల విస్తీర్ణం
- మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లు
- సాగును ప్రోత్సహించడంలో అధికారులు విఫలం

జహీరాబాద్ ప్రాంతంలో అంతరపంటగా చిరుధాన్యాలు సాగు

జహీరాబాద్, జనవరి 28: పూర్వకాలం ప్రతిఒక్కరూ ఎక్కువగా చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేవారు. వీటితో శారీరక దృఢత్వంతోపాటు ఆరోగ్యవంతంగా జీవించేవారు. ప్రస్తుతం పోషకాలు లేని ఆహారం తీసుకుం టుండడంతో ఎముకలు పెలుసుబారి అనారో గ్యం పాలవుతున్నారు. దీంతో మనిషి జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయి. జహీరాబాద్ ప్రాంతంలోని ఎర్ర, నల్లరేగడి నేలల్లో చిరుధా న్యాలు సాగు చేసే రైతులు అటువైపు మళ్లడం లేదు. వాణిజ్య పంటలకు మార్కెట్‌లో అధిక ధరలు ఉండడంతో రైతులు వాటి వైపు దృష్టి సారిస్తున్నారు. చిరుధాన్యాల సాగును వ్యవసాయ శాఖ ప్రోత్సహించడం లేదని, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఏటా చిరుధాన్యాల సాగు విస్తీర్ణం తగ్గిపోతున్నదని జహీరాబాద్ ప్రాంత రైతులు వాపోతున్నారు.

వర్షధారంగా చిరుధాన్యాల సాగు..

జహీరాబాద్ ప్రాంతంలో ఎక్కువగా ఎర్ర, నల్లరేగడి భూములు ఉన్నాయి. వర్షధారంగా రైతులు సామలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు, పండిస్తూ, మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకొనేవారు. క్రమంగా చిరుధాన్యాలను తినే అలవాటు తగ్గిపోవడం.. మార్కెట్‌లో ధర లేక సాగు తగ్గించారు. ప్రజలు ఎక్కువగా వరి బియ్యాన్ని అధికంగా తీసుకోవడంతో అనారోగ్యాలకు గురవుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు ఐరన్, క్యాల్షియం శాతం పెంచేందుకు చిరుధాన్యాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. 40 ఏండ్లు పైబడిన వారికి క్యాల్షియం తగ్గడం వల్ల ఎముకలు పెలుసుబారి విరిగిపోతున్నాయి. వీటి నివారణకు అంబలి, సంగటి, బెల్లంతో చేసిన అట్లు, కొర్ర, సామ అన్నం తినేవారు.

పాత పంటలకు సాయమేది?

చిరుధాన్యాల సాగు తగ్గిపోవడం, వాటి సాగుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించకపోవడంతో రైతులు సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. వానకాలంలో రైతులు రాగి, జొన్న, సజ్జలు, సామలు, కొర్రలు, సాగు చేసే వారు. యాసంగిలో రాగి, జొన్న, సజ్జలు, సా గు చేస్తారు. వ్యవసాయ అధికారుల ప్రోత్సాహం లేక రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. చిరుధాన్యాలు సాగు చేసే రైతులకు మార్కెట్ సదుపాయం కల్పించి ప్రో త్సహించాలని రైతులు కోరుతున్నారు. చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పడిపో వడంతో దిగుబడులు అంతంతమాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన పెరుతున్నది. అందుకు అనుగుణం గా మార్కెట్ లో చిరుధాన్యాలు లభించడంలే దు. జహీరాబాద్ లో పాత పంటలకు డిమాండ్ పెరిగినా, యాసంగిలో ప్రభు త్వ ప్రోత్సాహం కరువవ డంతో రైతులు సాగు చేసేందు కు ఆసక్తి చూపడం లేదు. అంతరించి పోతున్న చిరుధాన్యాల పంటల సాగును పెంచేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

సుందర చైతన్య ఆశ్రమంలో పూజలు

గుమ్మడిదల, జనవరి 28 : గుమ్మడిదల సుందర చైతన్య ఆశ్రమంలోని తద్వాణంలో శ్రీకృష్ణుడి పల్లకీ సేవ కనులపండువగా నిర్వహించారు. ఆదివారం తద్వణంలోని ఆశ్రమ పీఠాధిపతి జల్లిపల్లి బ్రహ్మం ఆధ్వర్యంలో తద్వాణం 18వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. వారం రోజుల నుంచి భజనలు, కీర్తనలు, సదస్సులు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఇందులో భాగంగా చివరి రోజు ఆదివారం గురుజల్లిపల్లి బ్రహ్మం ఆధ్వర్యంలో పల్లకీ సేవను గ్రామ పురవీధుల మీదుగా ఊరేగించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. తద్వాణం సుందర చైతన్య పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో భక్తులు

గుమ్మడిదల వర్తకసంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

గుమ్మడిదల, జనవరి 28 : గుమ్మడిదల వర్తక సంఘంలో ఆదివారం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించగా, ఆ గ్రామానికి చెందిన వర్తకుడు ఆకుల సత్యనారాయణ భారీ మెజార్టీతో గెలిచారు. నూతన అధ్యక్షుడిని పలు పార్టీల నేతలు సన్మానించారు.


నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న స్థానిక నాయకులు

నేడు బీఆర్ఎస్ సమావేశం

అందోల్, జనవరి 28 : అందోల్‌లోని లక్ష్మీనర్సింహా ఫంక్షన్‌హాల్‌లో సోమవారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించనున్నామని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సాగర శ్రీధర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ స్పీకర్ మధుసుదన్ చారి హాజరవుతారని వెల్లడించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలిరావాలి వచ్చి విజయ వంతం చేయాలని కోరారు.

కాల్వల్లో రసాయనిక వ్యర్థాలు

పరిశ్రమల నుంచి వస్తున్న రసాయనిక వ్యర్థాలు

జిన్నారం, జనవరి 28 : గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలో పరిశ్రమల నుంచి రసాయనాలు నిత్యం బయటకు వస్తున్నాయి. కొన్ని పరిశ్రమలు గుట్టుచప్పుడు కాకుండా రసాయనాలను కాల్వలోకి వదులుతున్నాయి. గతంలో భూమిలో దాచిన రసాయనాలు తరుచూ బయటకు వస్తుండడంతో వాటిపై మట్టిని చల్లుతున్నారు. అయ్యమ్మ చెరువు పైభాగంలోని పరిశ్రమల నుంచి వస్తున్న రసాయనాలు చెరువులో కలుస్తున్నాయి. దీంతో చెరువు నుంచి దుర్వాసన వస్తోందని పలువురు వాపోతున్నారు.

భూ తగాదా: అన్నచేతిలో తమ్ముడు హతం

సదాశివపేట, జనవరి 28: భూతగాదాతో తమ్ముడిని గొడ్డలితో కొట్టి చంపిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కంబాలపల్లికి చెందిన కుమ్మరి ప్రభాకర్, ఆంజనేయులు అన్నదమ్ములు. 20 ఏండ్లుగా ఇద్దరి మధ్య భూవివాదం ఉన్నది. ఈ విషయంలో ఇద్దరి మధ్య జరిగిన గొడవ చంపుకొనేదాకా వెళ్లింది. శనివారం రాత్రి ఇద్దరు గొడ్డళ్లతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో తమ్ముడు ఆంజనేయులు(38) అక్కడికక్కడే మృతిచెందగా, అడ్డొచ్చిన తండ్రి చంద్రయ్యకు తీవ్రగాయాలయ్యాయి. తండ్రి చంద్రయ్యను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జహీరాబాద్ సీఐగా రవి

జహీరాబాద్, జనవరి 28 : జహీరాబాద్ పట్టణ సీఐగా ఆర్.రవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ సీఐగా పని చేసిన బి.రాజును బదిలీ చేస్తూ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు మల్టీజోన్-2 ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి సీసీఎస్‌లో సీఐగా పని చేస్తున్న రవిని జహీరాబాద్ పట్టణ సీఐగా బదిలీ చేశారు. జహీరాబాద్ పట్టణ సీఐగా పని చేస్తున్న రాజును హైదరాబాద్‌లోని ఐజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

సంగారెడ్డి అర్బన్, జనవరి 28 : సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలిగించి, వారి స్థానంలో రూ. లక్షలు లంచం తీసుకుని వేరే వారికి ఉద్యోగం ఇచ్చారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న కార్మికులను తొలిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబుని సస్పెండ్ చేయాలని కోరా రు. సీఐటీయూ నాయకులు రాజు, దాసు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నాగల్‌గిద్ద, జనవరి 28 : మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదివారం నారాయణఖేడ్‌లోని క్యాంప్‌లో ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డిని సూపరింటెండెంట్ అనురాధ, సిబ్బంది కలిసి కోరారు. ఈ సందర్భంగా విద్యుత్, మంచినీటి సమస్యను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పక్షం రోజుల్లో అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే హామీనిచ్చారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGA REDDY DISTRICT
Succession OP No. 1 of 2024

Between:
1) T.R.V. Krishna Prasad S/o. Late Toranala Ramachandram Aged about 47 years, Occ: Private Service, R/o. H.No.4818, New MIG Phase-2, Vidyuth Nagar, BHEL Town Ship, Road No.18, Ramachandrapuram, Sangareddy District, T.S.
2) Thornala Sridhar Babu S/o. Late Toranala Ramachandram Aged about 45 years, Occ: Central Govt. Employee, R/o. H.No.12/2, Old No.23, 3rd Main 1 Cross, G.M Palya, Bangalore North, Karnataka-560075.
3) Dr. Thaduri Uttara Phalguni D/o. Late Toranala Ramachandram W/o. Thaduri Anand Rao, Aged about 50 years, Occ: Govt. Employee, R/o. H.No.10-98/99, Flat No.402, Brindavan Residency, New Gaddiannaram Colony, Dilsukhnagar, Hyderabad, T.S.
4) Tornala Shravana Kumari D/o. Late Toranala Ramachandram W/o. Chippalturhty Srinivas, Aged about 49 years, Occ: Household, R/o. Plot No.38, Anutejas Laxmi Villas, Jyothi Nagar, Ashok Nagar, Ramachandrapuram, Sangareddy District, T.S.
...Petitioners

AND
1) The Manager, State Bank of India & others ...Respondents

To
All concerned
Please take notice that the Petitioners has filed above said SOP against the Respondents to grant succession certificate of deceased Late Toranala Ramachandram. The above said SOP is posted on 02-04-2024 at 10:30 AM for your objections if any. Any body has any objections please appear in person or through your Advocate on the above mention date and time other wise the matter will be decided exparte.

SCHEDULE 'A' PROPERTY
locker account No.70200548888 Locker No.G3/79, standing in the name of Late Toranala Ramachandram, under the custody of State Bank of India, BHEL Town Ship Branch, Hyderabad.
SCHEDULE 'B' PROPERTY
Saving account No.1114104000046109, IDBI Bank Limited, Serilingampally Branch, at Chanda Nagar, Hyderabad. Respondent No.2 an amount of Rs.1,07,393.40/-.
SCHEDULE 'C' PROPERTY
Shares through demat NSDL DPID IN300450 Client ID 14472012 account of IDBI Bank Limited, Serilingampally branch at Chanda Nagar of shares of BHEL Limited and Nagarjuna Fertilizer.
SCHEDULE 'D' PROPERTY
Saving account No.52190566707 of Rs. 4,38,164.95/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'E' PROPERTY
FDR No.62471582354 an amount of Rs.1,68,396/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'F' PROPERTY
FDR No.62471582514 an amount of Rs.1,68,775/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'G' PROPERTY
FDR No.62498528355 an amount of Rs.10,58,592/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'H' PROPERTY
FDR No.62498317097 an amount of Rs.62,121/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'I' PROPERTY
FDR No.37833695457 an amount of Rs.62,121/- in State Bank of India, BHEL Town Ship Branch, Ramachandrapuram, Patancheru.
SCHEDULE 'J' PROPERTY
Saving Account No.73149650118 an amount of Rs.97,679.40/- in A.P. Gramina Vikas Bank, BHEL Township Branch, Patancheru.
SCHEDULE 'K' PROPERTY
Saving Account No.045510025060857 an amount of Rs.91,427/- in Andhra Bank now Union Bank of India, Ramachandrapuram Branch.
SCHEDULE 'L' PROPERTY
Term Deposit No.045520100107692 an amount of Rs.3,65,711/- in Andhra Bank now Union Bank of India, Ramachandrapuram Branch.
//By the order of the court //

Sd/- T. ALI MIRZA ,BHRAMA CHARY, Advocates
22-8-362, Darulshifa, Hyderabad, T.S.
Cell No:9849097653, 9441792781